క్లుప్తంగా

'బ్రౌన్'కు 100 పుస్తకాలు

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన రిటైర్డ్ జియాలజిస్టు జె.వెంకటరామిరెడ్డి 100 పుస్తకాలను సోమవారం సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆ కేంద్రం గ్రంథాలయ సహాయకులు ఎస్.రమేశ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ జె.వెంకటరామిరెడ్డి బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో వంశీకి నచ్చిన కథలు, గాలిబ్ గీతాలు, సింహాచల వైభవం, మా పసలపూడి కథలు, భట్టిప్రోలు కథలు, తెలుగు కథాపారిజాతాలు, తెలుగు కథ, జిల్లా మాన్యువల్ ఆఫ్ ద కడప డిస్ట్రిక్టు ఇన్ ద ప్రెసిడెన్సీ ఆఫ్ మద్రాస్, పలు అంతర్జాతీయ కవుల సాహిత్యం తదితర విలువైన పుస్తకాలు ఉన్నాయన్నారు.

అన్నదానం



చౌడమ్మ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న మడితాటి వీరబ్రహ్మయ్యచారి

కడప అర్బన్: కడప నగరంలోని నబీకోటలో వున్న తన్మయి వెల్‌నెస్ వరల్డ్ అధినేత మడితాటి వీరబ్రహ్మయ్య ఆచారి, తల్లిదండ్రులు కృష్ణమాచారి, రాజేశ్వరమ్మలు కార్తీకమాసం పురస్కరించుకుని హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నగర శివార్లలోని చౌడమ్మ వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే దివంగత శకుంతలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మానుగుంట రమేష్‌బాబు కడప నగరంలోని జెడ్పీ సమీపంలో వుండే ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతిగృహంలో అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, ఆర్టీసీ రిటైర్డ్ డీఎం నాగుల రాంప్రసాద్, పుట్టా పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, వెంకటసురేష్‌బాబు, దామోదర్, టైలర్ రవి, ఎలక్ట్రీషన్ మధు, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



పిరమిడ్ విన్యాసాలు చేస్తున్న ఎన్‌సీసీ కేడెట్స్

వైవీయూ: కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ దినోత్సవం, ఫ్లాగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వేమల సలీం బాషా మాట్లాడుతూ ఎన్‌సీసీలో చేరడం ద్వారా విద్యార్థికి క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. శారీరకంగాను, మానసికంగాను ధృడంగా తయారవుతారని పేర్కొన్నారు. ఎన్‌సీసీలో చేరడం ద్వారా విద్య, రక్షణ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని సూచించారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ బి. స్వరూప మాట్లాడుతూ ఎన్‌సీసీ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్స్ నిర్వహించిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి. గురివిరెడ్డి, అధ్యాపకులు డా. శాలిని, అనూరాధ, పి.వి.సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు తక్షణం చెల్లించాలి

కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో కరోనా సమయం నుంచి కొనసాగుతున్న శానిటేషన్ విభాగంలో డైలి వేజ్ వర్కర్లకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోద తీర్మానం లేదని వేతనాలు పెండింగ్‌లో ఉంచడం సరి కాదని, తక్షణం వేతనాలు విడుదల చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లా, నగర అధ్యక్ష,కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డికి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలం నుండీ తమ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికుల పట్ల ఇలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. వేతనాలు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉంచడం మూలంగా రోజువారీగా పాలు, కూరగాయలు కుటుంబ పోషణ కష్టతరమైందని, పిల్లల చదువులకు, ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చవలముడి జనార్ధన, డైలీ వేజ్ కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీది మత విద్వేష పాలన

కడప వైఎస్ఆర్ సర్కిల్: దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మత విద్వేషంతో పరిపాలన చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. సోమవారం నగరంలోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వైభవంగా మణికంఠుడికి పుష్పాభిషేకం

కడప కల్చరల్ : కడప నగరం హౌసింగ్‌బోర్డులోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శబరి గిరీశుడు అయ్యప్ప పుష్పాభిషేకం సోమవారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్త డి.వెంకటరెడ్డి బృందం ఈ సందరర్భంగా ఆలయ ధ్యాన మందిరంలో ఎత్తయిన పీఠంపై స్వామిని విశేష అలంకారంలో కొలువుదీర్చారు. ఎదురుగా శబరిమల ఆలయాన్ని తలపిస్తూ 18 మెట్లు వాటిపై దీపాలు ఏర్పాటు చేశారు. మండపాన్ని పూర్తిగా పూలతో అలంకరించారు. నిర్వాహకులు సమకూర్చుకున్న రంగురంగులతో కమనీయంగా కనిపించే పూలతోపాటు భక్తులు సమర్పించిన పూలను కలిపి స్వామికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు గుట్టలుగా పోసేందుకు తట్టలతో పూలు తెచ్చారు. ఒక్కొక్కరు వరుస క్రమంలోవెళ్లి తాము తెచ్చిన పూలను స్వామికి సమర్పించారు. స్వామి మహిమలను కొనియాడుతూ భజనలు నిర్వహించారు. మహిళా భక్తబృందాలు పుష్పాభిషేకానికి తమవంతు సేవలు అందించారు. అనంతరం భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవానికి నగరం నలుమూలల నుంచే కాకుండా సమీప గ్రామాల నుంచి అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



పూజా కార్యక్రమాలకు హాజరైన మహిళలు



హాజరైన అయ్యప్ప భక్తులు

నేడు, రేపు విశేష పూజలు



కోదండరామాలయంలో మాట్లాడుతున్న ఆలయ ప్రతినిధి వెంకటరెడ్డి

కడప కల్చరల్ : కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలోగల శ్రీ కోదండ రామాలయంలో మంగళ, బుధవారాలు శ్రీ మణికంఠస్వామికి పడిపూజ, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ధర్మకర్త వెంకటరెడ్డి, ఆలయ కమిటీ, అయ్యప్పసేవా సమితి ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఈ వివరాలు తెలిపారు. ఈ ఏడాది కూడా తమ ఆలయంలో అయ్యప్పస్వామికి పూజోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 26న మండల పూజ, 27న గ్రామోత్సవం ఉంటుందన్నారు. మంగళవారం ఉదయం 6 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, సాయంత్రం 6 గంటలకు మండల పూజ ఉంటుందన్నారు. ఇదే సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అధ్యక్షులు రాజు దేశ్‌పాండే, రామచంద్రమూర్తి, మున్నం లక్ష్మణ్‌రెడ్డిస్వామి భజన బృందంచే భజన కార్యక్రమం, రాత్రి 11 గంటలకు బిక్ష ఏర్పాటు చేస్తారన్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మున్నం లక్ష్మణ్‌రెడ్డి స్వామి, శ్రీ కోదండ రామాలయ భక్తబృందంచే బృంద గానం, కోలాటం ఉంటుందన్నారు.

ప్రజాసమస్యలపై వేగంగా స్పందించాలి

– కమిషనర్ మనోజ్‌రెడ్డి



అర్జీలను పరిశీలిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 34 అర్జీలు రాగా అందులో ఇంజనీరింగ్ విభాగం అర్జీలు 10, టౌన్‌ప్లానింగ్ 7, రెవెన్యూ 8, హెల్త్ విభాగం 3, ఎస్టాబ్లిష్‌మెంట్ 1, సచివాలయం 2, యూపీఏ విభాగానికి సంబంధించి 3 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్‌చంద్ర, ఈఈలు నారాయణస్వామి, ధనలక్ష్మి, ఏసీపీ మునిరత్నం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్వోలు కన్నయ్య, విజయభాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసీ కెనాల్‌లో పూడిక తీయాలి

కడప నగరంలోని కేసీ కెనాల్ కాలువతోసహా అన్ని కాలువల్లో పూడిక తీత చర్యలు చేపట్టాలని కమిషనర్ మనోజ్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కేసీ కెనాల్, మార్కెట్‌యార్డు, అప్సర సర్కిళ్లు, చిలకలబావి, పాలెంపల్లె తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అప్సర–చిన్నచౌకు పోలీసుస్టేషన్, చిలకలబావి–నేషనల్ హైవే వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు వెడల్పు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

ఆలయాలలో కార్తీక దీప కాంతులు



ప్రత్యేక అలంకరణలో శివుడు

కడప కల్చరల్ : శివాలయాలు భక్తజనంతో సందడిగా మారాయి. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో అర్చకులు ఉదయం 3 గంటల నుంచే మూల విరాట్‌కు అభిషేకాలు, అలంకారం నిర్వహించారు. 4.30 గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించారు. ఆలయ ప్రాంగణాలన్నీ కార్తీక దీప కాంతులతో కళకళలాడాయి. ఒకదశలో దీపాలు పెట్టేందుకు చోటు చాలకపోవడంతో ఆలయ ప్రాంగణంలో ఖాళీ ఉన్న ప్రాంతాలలో కూడా భక్తులు దీపాలు పెట్టి మొక్కుకున్నారు. పలువురు భక్తులు కుటుంబ సభ్యులందరితో కలిసి వచ్చి పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలు శివాలయాలలో స్వామిని విశేషంగా అలంకరించారు. భస్మాభిషేకం, పూలు, పండ్లతో అలంకారం, రుద్రాక్షలతో అలంకారం భక్తులను ఎంతగానో ఆకర్షించాయి. పలువురు కార్తీక సోమవారం వన భోజనాలకు తరలి వెళ్లడంతో సాయంత్రం శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

కడప వైఎస్ఆర్ సర్కిల్: నగర శివార్లలోని 45వ డివిజన్ ఊటుకూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలోని శివాలయంలో కార్తీక నాల్గవ సోమవారం సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలవేళ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలందరికీ నగరంలో 2 సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణంకు రూ.5 లక్షలు వెంటనే మంజూరు చేయాలని, పాలెంపల్లె, రూకవారిపల్లెలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ నగర కార్యదర్శి యస్. వెంకట శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 50వ డివిజన్ సచివాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్హుల జాబితా, పంపిణీ పై కసరత్తు చేయాలన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అవి నెరవేర్చాలన్నారు. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని పాలెంపల్లె, రూకవారిపల్లె లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సరోజనగర్ వద్ద చలమారెడ్డి పల్లె వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులైన విద్యుత్తు, మంచి నీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు తదితర వసతులు కల్పించి లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, 50 వ డివిజన్ సీపీఐ నాయకులు టక్కోలి మనోహర్ రెడ్డి, అంకుశం, చంద్రశేఖర్ రెడ్డి, పక్కీరప్ప, నాగిరెడ్డి , వడ్ల భాగ్యలక్ష్మి, కొండయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



50వ డివిజన్ సచివాలయం వద్ద నిరసన చేపడుతున్న సీపీఐ నాయకులు

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా



సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: డీకేటీ మాఫియాకు, వడ్డీ వ్యాపారస్తులకు అండగా వ్యవహరిస్తున్న కడప వెస్ట్ జోన్ సబ్ స్టేషన్ ఏఈ వెంకట రమణపై చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. నంద్యాల నాగిరెడ్డి కాలనీలో సీపీఐ సీనియర్ నాయకులు , వృద్ధ దంపతులు దస్తగిరి, రహీంబి ఇంటికీ తొలగించిన విద్యుత్ కనెక్షన్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాత్రి బిల్టప్ వద్దగల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ నాయకులు బాధితుల కుటుంబం కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండదండలతో అకారణంగా వృద్ధ దంపతుల ఇంటికి విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు అక్రమాలకు తెర లేపారని విమర్శించారు. కాగా మంగళవారం ఉదయం 10 గంటల లోపు ఆ ఇంటికి విద్యుత్ పునరుద్ధరిస్తామంటూ సంబంధిత అధికారులు ఇచ్చిన హామీ మేరకు ధర్నా విరమించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి యస్. వెంకట శివ, సహాయ కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు మునయ్య, లింగన్న, భాగ్యలక్ష్మి, చైతన్య, లక్ష్మీనారాయణ, దస్తగిరి ,పకీరప్ప, తిరుపాలు, కృష్ణ, శివ,తేజ, చంద్ర పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడు అరెస్ట్

కడప అర్బన్: కడప నగరంలోని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్రముక్కపల్లిలో సోమవారం సాయంత్రం సీఐ బి. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ జి. అమర్‌నాథ్‌రెడ్డి తమ సిబ్బందితో కలిసి మట్కా నిర్వాహకుడు రామయ్యను అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి రూ.50,130 నగదును, మట్కా స్లిప్‌లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో అతనిపై కడపలో అనేక కేసులను నమోదు చేశారు.

వ్యవసాయ కూలీలకు ఇంటి స్థలం ఇవ్వాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కూలీలకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల ఇంటి స్థలం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్ల స్థలం, రెండు ఎకరాల ప్రభుత్వ సాగు భూమి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి .సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, అధికారంలోకి వస్తే ప్రతి గ్రామంలో పేదలందరికీ మూడు సెంట్ల స్థలం, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి రూ.4 లక్షలతో ఇల్లు కట్టిస్తామని ప్రకటించారన్నారు. ఆ హామీ అమలు చేసేందుకు తక్షణమే అన్ని సచివాలయ కేంద్రాలలో దరఖాస్తులను తీసుకోవాలన్నారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, వ్యవసాయ కూలీలు, రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. అందుకే ఈనెల 26వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పగడపూల మల్లికార్జున, ఆఫీస్ బేరర్స్ షావలి, అంజనప్ప, ఖాదర్‌బాషా, వేముల బాష, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రమణ్యం

వారసత్వ గడపకు నృత్య నీరాజనం



నృత్యం చేసిన విద్యార్థినులతో నిర్వాహకులు

కడప కల్చరల్ : వారసత్వ వారోత్సవాలను రోజుకు ఒక కళారూపంపై నిర్వహించడం సభ్యుల సహకారంతోనే సాధ్యమైందని ఇంటాక్ సభ్యులు మంజులరాణి, లయన్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఇంటాక్ ఆధ్వర్యంలో వారసత్వ వారోత్సవాల ముగింపు సభ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ కేవలం శాస్త్రీయ, జానపద నృత్యాలతో కార్యక్రమాన్ని ప్రసంగాలు లేకుండా ఏర్పాటు చేయడం విశేషమన్నారు. ఈ సందర్భంగా నృత్యం చేసిన చిన్నారులందరినీ లయన్స్‌క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, పూర్వ అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కొండూరు జనార్దన్‌రాజు, బోగాల కొండారెడ్డి, సుగవాసి గంగాధర్, గౌరీశంకర్, నాగవేణి, గురుమోహన్‌రెడ్డి, మునికుమార్, వెంకటరెడ్డి, గురివిరెడ్డి తదితరులు సన్మానించారు. కళాశాల విద్యార్థులతోపాటు ఇతర పాఠశాలల నుంచి వచ్చి వారసత్వం గురించి లఘు నాటికలు ప్రదర్శించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.